# జాతీయ ఆరోగ్య మిషన్
# ఆయుష్ గ్రామము
# మార్గదర్శక సూత్రములు మరియు ఆచరణ వివరములు

# జాతీయ ఆరోగ్య మిషన్

- ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వంచే, ఆయుష్ శాఖ ద్వారా 12 వ ప్రణాళికా కాలంలో రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాలలో అమలు కోసం నేషనల్ ఆయుష్ మిషన్ (NAM) ను ప్రారంభించింది. ఆయుష్ వైద్య విధానములను తక్కువ ఖర్చు ద్వారా వైద్య సేవలను ప్రోత్సహించడం, విద్యా సంస్థలను బలోపేతంచేయడం, ఆయుర్వేద, సిద్ధ, యునాని మరియు హోమియోపతి మందుల నాణ్యత, నియంత్రణ అమలును సులభతరం చేయడం నేషనల్ ఆయుష్ మిషన్ యొక్క ప్రాథమిక లక్ష్యం. ఈ మిషన్ ను 2014-15 సంవత్సరం నుండి అమలు చేయుచున్నారు.

# జాతీయ ఆరోగ్య మిషన్ లో

బాగంగా ఈ కార్యకలాపాలను చేపట్టడం జరుగుతుంది.

- ఆయూష్ గ్రామము (AYUSH Gram)
- ప్రజారోగ్య పెంపు కార్యకలాపాలు (Public Health Outreach Activity)
- పాఠశాల ఆరోగ్య కార్యక్రమం (School Health Programme)
- జీవన విదానం ద్వారా ప్రవర్తన మార్పు **(Behavior Change Communication)**

| | Ayush Gram | Public health out reach | School Health Programme |
|---|---|---|---|
| Mode of working | Each and every house in a village has to be sensitized about "Ayush therapies" | Involve / reach the public at mass gatherings, panchayats, ayush centres | Confined to all government schools in a village |
| Means | House to house surveillance/ education | Health camps and Health education | Health camps and Health education |
| Primary focus | Medicinal plant cultivation and use / Yoga and diancharya | Communicable / non communicable diseases/ Dinacharya | Nutritional diseases/ Dinacharya/ Yoga |
| Whose help is sought | Asha workers, anganwadi workers, health volunteers, Teachers, Elected members , other health personel | Health volunteers, teachers, Locally elected members | Health volunteers Teachers |
| Facilities | Medical kit will be supplied | Medicines through camps, IEC material | Yoga, life style education |

# ఆయుష్ గ్రామము యొక్క ముఖ్య ఉద్దేశ్యములు

1. ఆయుష్ వైద్య విధానములో పేర్కొనబడిన, ఆహార, విహార నియమాలపై అవగాహన కల్గించి తద్వారా వ్యాధి నిరోధక శక్తి పెంపొందింప చేయుట.
2. ఆయుష్ గ్రామ పరిసర ప్రాంతములలో లభ్యమగు ఔషధ మొక్కలను గుర్తించి వాటిని పరిరక్షించి, సాగు చేసి, వాటి సంపదను పెంపొందింపచేసి వాటి ఔషధ ఉపయోగాలపై అవగాహన కల్గించుట.
3. సాధారణంగా వచ్చే వ్యాధులకు వారి ప్రాంతాలలో లభ్యమయ్యే ఔషధ మొక్కల ద్వారా నయమయ్యే విధానము తెలియచేయుట (గృహ వైద్యము).

4. ఆయుష్ గ్రామమునందు ఆరోగ్య కార్యకర్తల సహాయముతో స్వయం సహాయక సంస్థల సహకారంతో, వన మూలికలతో గృహ ఔషధాలను/మందులను తయారు చేసి, గృహ వైద్యము ద్వారా ఆరోగ్య సమస్యలు పరిష్కరించుకోవటం.

5. అట్టి ప్రాంతాలలో వచ్చే విష జ్వరాలు (మలేరియా), క్షయ, మరియు అతిసారము తదితర వ్యాధులపై అవగాహన కల్గించి అవి రాకుండా ముందు జాగ్రత్తలు మరియు నివారణ చర్యలు తెలియచేయుట. ఇట్టి గ్రామాల యందు ఆయుష్ వైద్య శిబిరములు నిర్వహించి ఆయుష్ విశిష్టతపై అవగాహన కల్గించుట.

6. జాతీయ  ఆరోగ్య కార్యక్రమములను అనుసరించి గర్భిణీలు మరియు బాలింతలు  తీసుకోవలసిన జాగ్రత్తలు, నవజాత శిశు జాగ్రత్తలు, తల్లిపాల విశిష్టత, వ్యాధి నిరోధక చర్యలు అంటు వ్యాధులపై మరియు వృద్ధా ప్యములో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన పెంచుట.

7. కాలానుగుణముగా వచ్చే వ్యాధులను నిరోధింప చేయటానికి అవగాహన కార్యక్రమాలు మరియు వీధి నాటకాల ద్వారా చర్యలు చేపట్టుట కళాజాతులు, బుర్రకథలు మొదలగునవి ప్రదర్శించవచ్చును.

8. ఆయుష్ గ్రామము నందు ఉన్న జనాభాను 0-5 సంవత్సరముల వారిని పిల్లలుగా, 5-18 సంవత్సరముల వారిని తరుణ వయస్కులుగా, 18-35 సంవత్సరముల వారిని యుక్త వయస్కులుగా, 35-60 సంవత్సరముల వారిని మధ్య వయస్సుగా 60 సంవత్సరముల పైబడిన వారిని వృద్ధులుగానూ పరిగణలోకి తీసుకోవాలి.

9. షెడ్యూల్ జాతులు, షెడ్యూల్ తెగలు మరియు వెనుకబడిన తరగతుల వారిని గుర్తించి, వారి జీవన విధానము మెరుగు పరచడానికి అవగాహన కల్గించుట.

10. ఆయుష్ గ్రామము నందు నెలకు రెండు వైద్య శిబిరములు వాలంటీర్ల సహాయముతో ఆయుష్ వైద్యాధికారి నిర్వహించుట.
11. అవసరమైన రోగులకు, ముఖ్యముగా పేద రోగులకు ఉచితముగా ఔషధములు పంపిణీ చేయుట.
12. ఆయుష్ గ్రామ కార్యక్రమము క్రింద యోగా కార్యక్రమములు చేపట్టా లి, మరియు 6 వ తరగతి పైన చదువు విద్యార్థినీ విద్యార్థులకు శిక్షణ ఇచ్చుట మరియు 18-35 మధ్య వయస్సు గలవారికి శిక్షణ మరియు అవగాహన కల్గించుట మొదలగునవి.
13. మెడిసినల్ ప్లాంట్ బోర్డు సహకారముతో రైతులలో ఔషధ మొక్కల పెంపకము మరియు వాటి విశిష్టతను తెలియచేసి తగు సూచనలు ఇచ్చుట. అవగాహన కార్యక్రమమును నిర్వహించుట.

# సురక్షిత మాతృత్వ కార్యక్రమము

ఈ కార్యక్రమము ద్వారా శిశు మరణాలు (IMR), ప్రసవ మరణాల (MMR) సంఖ్య తగ్గించుటకు తీసుకోవలసిన జాగ్రత్తలను గర్భిణీ స్త్రీలకుతెలియచేయుట.

# పాఠశాల ఆరోగ్య కార్యక్రమాలు

పాఠశాలలో విద్యార్ధినీ, విద్యార్ధులకు ఆరోగ్య శిభిరములు వైద్యాధికారులు నిర్వహించుట, అవసరమున్న వారికి చికిత్స చేయుట ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్ధులకు తగిన ఆసుపత్రికి రిఫర్ చేయుట. పౌష్టిక ఆహార నియమములు, వ్యాయామము చేయటలో శిక్షణ ఇచ్చుట. మంచి ఆరోగ్యమునకు శుభ్రత గురించి అవగాహన కలిగించుట, ఆసుపత్రులలో చేర్చి ప్రత్యేక చికిత్సలు అవసరమున్న వారిని తగిన ఆసుపత్రికి రిఫర్ చేయవలెను.

# జీవన విదానం ద్వారా ప్రవర్తన మార్పు కార్యక్రమము

మంచి ఆరోగ్యకరమైన ఆహారం మరియు జీవనశైలిని అలవర్చుకోవడం ద్వారా సమాజం యొక్క ప్రవర్తనలో మార్పు తీసుకురావడం కోసం ప్రచారం చేయడం ఈ కార్యక్రమము యొక్క ఉద్దేశం.

# ఆయుష్ కార్యకలాపాలపై శిక్షణ

ఆయుష్ మిషన్ లో బాగంగా ఆశా కార్యకర్తలకు, అంగన్ వాడి కార్యకర్తలకు, మరియు ఉపాధ్యాయలకు ఆయుష్ కార్యక్రమాలపై శిక్షణ కల్గించుట మరియు పై కార్యక్రమాల వివరములను, ఆయుష్ అధికారులు నమోదు చేసి పరిశీలించి వాటిని ఆయుష్ పోర్టల్ లో ఆన్ లైన్ ద్వారా ఆయుష్ కమిషనర్ గారికి, తెలియచేయుట.

# ఆయుష్ గ్రామము ఎంచుకొనుటకు మార్గదర్శకాలు

- ఒక బ్లా కునుంచి ఒక గ్రామము లేదా ఒక రెవెన్యూ డివిజన్ నుంచి నాలుగు గ్రామములు ఆయుష్ గ్రామము కొరకు గుర్తించుట.
- ఒకొక్క ఆయుష్ గ్రామము నందు (1000) నుంచి (2000) సుమారు గ్రామ జనాభా కలిగి ఉండాలి మరియు (300) నుంచి (500) ఇండ్ల సముదాయము కలిగి ఉండాలి.
- ఎంచుకోబడిన ఆయుష్ గ్రామములో పేద ప్రజలు, షెడ్యూల్ తెగలు, షెడ్యూల్ జాతులు, వెనుకబడిన తరగతులు, మైనారిటీలు ఎక్కువుగా కలిగి ఉండాలి.
- వెనుకబడిన మరియు సుదూర, మారుమూల గ్రామాలకు ప్రాధాన్యత ఇవ్వవలెను?

# వాలంటీర్ల ఎంపికకు మార్గదర్శకాలు

•గ్రామానికి 3-5 నుండి స్వచ్ఛంధ సేవా వాలంటీర్లను గ్రామ సభ ద్వారా ఎంపిక చేయాలి.

•ఎంచుకోబడిన వాలంటీర్స్ కనీసము 10 వ తరగతి ఉత్తీర్ణత కలిగి యోగా మరియు నేచురోపతి పట్ల అవగాహన మరియు  ఉత్సాహము కలిగి ఉండాలి.

•స్త్రీ పురుషులను సమానముగా వాలంటీర్స్ గా ఎంచుకోవాలి. 18 సంవత్సరముల నుంచి 35 సంవత్సరముల మధ్య వయస్సు కల వారు ఎంపికకు పనికి వస్తా రు.

•ఎంచుకోబడిన వాలంటీర్స్ కు ఆయుష్ కిట్స్ ఇవ్వబడును మరియు వారి సేవలు స్వచ్ఛందముగా వినియోగించుటకు సమ్మతి తెలియచేయాలి.